


నర్సాపూర్ ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో శ్రీనివాసులు



చిలిపిచెడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ ముసాద్దీక్, సిబ్బంది



పెద్దశంకరంపేటలో ఓటుహక్కు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ గ్రేస్‌బాయి, అధికారులు



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్‌చంద్రపాల్ , కౌన్సిలర్లు




టేక్మాల్ లో ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దారు కృష్ణ,రెవెన్యూ సిబ్బంది



అల్లాదుర్గం తహసీల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న సతీష్ కుమార్, సిబ్బంది

# ఓటు వజ్రాయుధం

## జిల్లావ్యాప్తంగా ఓటరు దినోత్సవం



శివ్వంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, అధికారులు

మెదక్ జిల్లావ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని వక్తులు పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు చైతన్యంతోనే నవ భారతాన్ని నిర్మించవచ్చన్నారు. మెదక్ పట్టణంలోపాటు మున్సిపాలిటీలు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అధికారులు ఓటర్లతో ప్రతిజ్ఞ చేశారు.

- మెదక్ జిల్లా నెట్‌వర్క్, జనవరి 25



వెల్దుర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



రామాయంపేటలో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ రజినీ కుమారి, సిబ్బంది



తూప్రాన్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి



చేగుంట పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ గియాన్సిబేగం

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

తూప్రాన్, జనవరి 25 : పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జడ్పీసీఈవో వెంకట శైలేశ్ సూచించారు. గురువారం తూప్రాన్ మున్సిపాలిటీలోని అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద ఉన్న తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్‌ను మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు చేశారు. వారివెంట ప్రధానోపాధ్యాయుడు మురళి ఉన్నారు.

## ఉత్తమ డీఎంహెచ్‌వోగా డాక్టర్ చందూనాయక్

- రాష్ట్ర స్థాయిలో ఎంపిక
- అవార్డు అందజేసిన హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్



మెదక్ డీఎంహెచ్‌వో చందునాయక్‌కు అవార్డు అందజేస్తున్న హెల్త్ సెక్రటరీ

మెదక్, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందూనాయక్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డీఎంహెచ్‌వోగా ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బేగంపేటలోజరిగిన 2022-23 సంవత్సరం హెల్త్ రివ్యూ సందర్భంగా హెల్త్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆయనకు అవార్డు అందజేశారు. మెటర్నల్ హెల్త్ విభాగంలో 5, చైల్డ్ హెల్త్, ఇమ్యూనైజేషన్‌లో 11, ఎనిమియా ముక్త్ భారత్‌లో 26, టీబీలో ఫస్ట్, తెలంగాణ డయాగ్నోస్టిక్‌లో 2, ఎన్సీడీలో 1వ ర్యాంకులు సాధించినందుకు చందూనాయక్‌కు బెస్ట్ డీఎంహెచ్‌వో అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బంది సహకారంతో ఈ అవార్డు లభించిందన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

### ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మల్లుపల్లిలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నేతలు

శివ్వంపేట, జనవరి 25 : మండలంలో జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు భేష్ అని ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మల్లుపల్లి గ్రామంలో జడ్పీటీసీ మహేశ్‌గుప్తా సొంతంగా రూ. 1.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ మహేశ్‌గుప్తా చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. గ్రామస్థులందరు వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పిట్ల సత్యనారాయణ, యాదాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, పవన్‌గుప్తా, మర్రి మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మోకాళ్ల నవీన్, వంజరి కొండల్ తదితరులు ఉన్నారు.

### కుకునూర్‌లో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

వెల్దుర్తి, జనవరి 25 : గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజలకు మౌలిక వసతుల కల్పించడానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కుకునూర్‌లో నూతనంగా పంచాయతీ భవనాన్ని నిర్మించుకొని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్ ప్రీతి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ లక్ష్మి, పీఆర్ డీఈ రాధిక, తహసీల్దార్ తులసీరాం, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి పాల్గొన్నారు.

## హెచ్‌ఎంకు ప్రశంసాపత్రం అందజేసిన కలెక్టర్

చిన్నశంకరంపేట, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా పాలనాధికారి కార్యాలయంలో మాక్‌పోల్ నిర్వహణ, అవగాహనలో ఉత్తమ ప్రతిభకనబర్చిన సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేగూరి సాయిరెడ్డికి కలెక్టర్ రాజర్షిషా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేశ్, ఏఎంవో సుదర్శనమూర్తి, సైన్స్ అధికారి రాజిరెడ్డి, నోడల్ ఉపాధ్యాయుడు రవి పాల్గొన్నారు.

**రామాయంపేటలో..**

రామాయంపేట, జనవరి 25 : గత సంవతరం జరిగిన మాక్ పోలింగ్‌లో ప్రతిభ చాటిన రామాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు. గురువారం కలెక్టరేట్‌లో రామాయంపేటకు చెందిన ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల హెచ్‌ఎం జయనిర్మలకు కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు.

## బీవీఆర్‌ఐటీ కళాశాలను అభినందించిన కలెక్టర్

నర్సాపూర్, జనవరి 25 : పట్టణ సమీపంలోని బీవీఆర్‌ఐటీ కళాశాలను కలెక్టర్ రాజర్షి షా గురువారం అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కళాశాలలో ఉన్న ఎలక్టోల్ లిటరల్లీ క్లబ్ జిల్లాలో మొదటిస్థాయిలో నిలిచింది. ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులను అవగాహన కల్పిస్తున్నందుకు ప్రశంసా పత్రం లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె తెలిపారు. అదనపు కలెక్టర్ రమేశ్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్స్ రాజు, ప్రమోద్‌కుమార్, కళాశాల ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 25 : ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు కార్మికులు, ఆటో, ప్రైవేట్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు నర్సమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలోని సుమారు 25 లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. ఆర్టీసీలో మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు పూర్తిగా రోడ్డున పడ్డారని, వీరిని ఆదుకోవాలని కోరారు. రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికుల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భారతీయ న్యాయ సంహిత 106(1)(2)ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంవీ యాక్ట్ 2019 చట్టం అమలులో అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. కేరళలో అమలు చేస్తున్నట్లుగానే కార్మికులకు ఆన్‌లైన్ యాప్ తీసుకురావాలని కోరారు. కలెక్టర్‌ను కలిసివారిలో సీఐటీయూ నాయకులు ప్రశాంత్, సంతోష్, సద్దాం, షఫీ, గౌస్, షాబుద్దీన్, నవీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో..

నర్సాపూర్, జనవరి 25 : రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు గురువారం ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. రవాణా రంగంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు ఉన్నారని, వీరి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, ఆంజనేయులుగౌడ్, కుమార్, వెంకట్‌చారి, నరేశ్ గౌడ్, కిశోర్ తదితరులు ఉన్నారు.

## చిత్రలేఖనంలో విద్యార్థిని ప్రతిభ

మనోహరాబాద్, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో మనోహరాబాద్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. జిల్లా స్థాయిలో రెండోస్థానంలో నిలిచిన విద్యార్థిని అరీబాఖనం కలెక్టర్ రాజశ్రీషా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అం దుకున్నట్లు హెచ్‌ఎం రెహానా సుల్తానా, చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి తెలిపారు. పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రతిభచాటిన ప్రవీణ్‌కు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.



ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

## అనుమతి లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే చర్యలు

మెదక్, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు రాజర్షిషా గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణాపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా నివారణకు డివిజన్ల వారీగా మూడు టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఇసుక, మట్టిని రవాణా చేసే వాహనాన్ని సీజ్ చేసి, మైనింగ్ ఏడీకి పంపించాలని కలెక్టర్ సూచించారు.

## కేజీబీవీ విద్యార్థినులకు ప్రథమ బహుమతి



హైదరాబాద్‌లో బహుమతి అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

నర్సాపూర్, జనవరి 25 : 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన కేజీబీవీ విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచి సత్తాచాటారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో యంగ్ ఓటర్స్ (నుక్కడ్ నాటక్) స్కిట్‌ని చేసి రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు వీణ, మంజుల, మౌనిక, అర్చన, దివ్య, అర్చన, స్పందన, అంకితను ప్రిన్సిపాల్ శ్వేత,సిబ్బంది అభినందించారు. గైడ్ టీచర్ విష్ణుతేజ పాల్గొన్నారు.

# పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం..

### పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు

రామాయంపేట, జనవరి 25 : మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అధ్వర్యంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి, రామాయంపేట పట్టణానికి పూర్వవైభవం తెస్తామని పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు అన్నా రు. గురువారం రామాయంపేటలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో నిలిచిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఇచ్చి న డబుల్ బెడ్ రూం ఇండ్లను రీ వెరిఫికేషన్ చేసి మిగిలిన 54 ఇండ్లను నిరుపేదలకు ఎమ్మెల్యే సమక్షంలో అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తారన్నారు. సమావేశం లో మాజీ ఎంపీపీ యేసుగారి రమేశ్‌రెడ్డి, నాయకులు విప్లవ్, బైరం కుమార్, అల్లాడి వెంకటేశ్, చింతల స్వామి, సుంకోజు దామోదర్‌చారి, దోమకొండ యాదగిరి, ఎనిశెట్టి అశోక్, బొట్ల బాబు, కిషన్, శివ, ప్రకాశ్, సంతోశ్ తదితరులు ఉన్నారు.

# ఎన్నో ఏండ్ల కల తీరింది

### అఖిల భారత సాధువు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహరాజ్



పెద్దశంకరంపేటలో స్వాముకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

పెద్దశంకరంపేట, జనవరి 25 : అయోధ్యలో రామమందిరంలో బలరాముడి విగ్రహాన్ని ప్రాణప్రతిష్ఠ చేయడంతో ఎన్నో ఎండ్లుగా ఎదురు చూస్తున్న భారతీయుల కల తీరిందని అఖిల భారత సాధువు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహరాజ్ అన్నారు. గురువారం అయోధ్యలో బలరాముడి ప్రాణ ప్రతిష్ఠలో పాల్గొని తిరిగి కొండాపూర్ వెళ్తున్న సంగ్రాం మహరాజ్, దేవీదాస్ మహరాజ్‌ను భారీ ఊరేగింపుతో గాయత్రీ ఆలయం నుంచి రేణుకాఎల్లమ్మ ఆలయం వరకు స్వాగతం పలికారు. అనంతరం వివేకానంద విగ్రహం వద్ద ప్రసంగించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీ దత్తు, నాయకులు విఠల్, సీతారామరావు, సతీశ్‌గౌడ్, శ్రవణ్, కృష్ణమూర్తి, సర్వేశ్వర్, రవి వర్మ, వీరప్ప, శైలేశ్ పాల్గొన్నారు.

# టీఎన్జీవో మెదక్ యూనిట్ ఎన్నిక

మెదక్, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ అన్నారు. మెదక్ పట్టణంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో మెదక్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నరేందర్ మాట్లాడు తూ.. ఉద్యోగులకు న్యా యంగా రావాల్సిన ఆర్థికంగా, శాఖపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఈక్బాల్ పాషా, ఫజలుద్దీన్, మెదక్ యూనిట్ మాజీ అధ్యక్షుడు పంపరి శివాజీ పాల్గొన్నారు.

**జిల్లా నూతన కార్యవర్గం :** అధ్యక్షుడిగా ఆరెళ్ల రామాగౌడ్, కార్యదర్శిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా శివరాం, కోశాధికారిగా నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సలీం పాషా, సత్యనారాయణ, తులసీరా మ్, తుకారం, సీహెచ్ శేఖర్, సుశీల, సం యుక్త కార్యదర్శులుగా అజారుద్దీన్, లవన్‌గౌడ్, పవన్, పూర్ణచందర్, శాంతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాకేశ్, ప్రచార కార్యదర్శిగా హరికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా భాస్కర్, నవీన్, రాజేశ్, శ్రీనివాస్, సందీప్, గణేశ్, వెంకటేశ్, రాజశేఖర్, నిఖిల్ కుమార్, యశోద, ఎన్నికయ్యారు.

# గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

తూప్రాన్, జనవరి 25 : చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం కిష్టాపూర్ శివారులోని హల్దీవాగులో గురువారం ఉదయం లభ్యమైంది. కిష్టాపూర్‌కు చెందిన పిట్ల వెంకటయ్య (58) బుధవారం తెల్లవారుజామున తన పొలం పక్కనే ఉన్న హల్దీవాగులో చేపలు పట్టడానికి వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండడంతో వాగులో గల్లంతయ్యాడు. వెంకటయ్య ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పలుచోట్ల వెదికారు. హల్దీ వాగు ఒడ్డున వెంకటయ్య దుస్తులు, చెప్పులు కనిపించాయి. దీంతో వెంకటయ్య కుమారుడు సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం పొద్దుపోయేవరకు గజ ఈతగాళ్లతో గాలించినా ఫలితం లేకపోయింది. గురువారం ఉదయం వెంకట య్య మృతదేహం నీటిపైకి తేలడంతో ఒడ్డుకు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వెంకట్‌గోపాల్

నర్సాపూర్, జనవరి 25 : మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కార్యాలయంలో గురువారం కమిషనర్‌ను మున్సిపల్ సిబ్బంది సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# 75వ గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు



మెదక్ పరేడ్ గ్రౌండ్‌ను రోడ్ రోలర్‌తో చదును చేస్తున్న దృశ్యం

మెదక్, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : 75వ గణతంత్ర వేడుకలకు ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ రాజర్షి షా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం కలెక్టర్ ప్రసంగిస్తారు. తర్వాత స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తారు. 9:25 నుంచి 9:35 వరకు వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన. 9:35 నుంచి 10 గంటల వరకు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని మెదక్ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్‌కు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు.